మాట్లాడుతున్న బీఆర్ఎస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, పక్కన పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు

బీఆర్ఎస్‌ను ఆదరించి ఆశీర్వదించాలి

- పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి ఈశ్వర్
- కాటారంలో కార్నర్ మీటింగ్
- కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు
- పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు

మహదేవపూర్ (కాటారం)/మల్హార్, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఆదరించి ఆశీర్వదించాలని ఆ పార్టీ పెద్దపల్లి లోక్‌సభ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. బుధవారం సాయంత్రం పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పుట్ట మధు, రాష్ట్ర పరిశీలకుడు రమణారావుతో కలిసి కాటారం ప్రధాన కూడలి, మల్హార్ మండలంలోని తాడిచర్ల ప్రధాన కూడలిలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్‌కు పరాభవం తప్పదన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సాగునీరు ఇవ్వక, కరెంట్ కోతలతో రైతు అత్మహత్యలు, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యలు మొదలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీరందక వేలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ కమ్మంపల్లి నుంచి భూపాలపల్లి రోడ్ కోసం అటవీ శాఖకు రూ.4 కోట్లు చెల్లించలేని మంత్రి శ్రీధర్‌బాబు అభివృద్ధి చేస్తాడా? అని మండిపడ్డారు. తాడిచెర్ల నుంచి వెంచరామి రోడ్డు వేయలేని దద్దమ్మ అన్నారు. మోసపూరిత కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కొప్పు ల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్, కాటారం మండల అధ్యక్షుడు తోట జనార్దన్, మండల ఉపాధ్యక్షుడు ఊర వెంకటేశ్వరరావు, మండల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్ , మండల యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మండల మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్య, అధికార ప్రతినిధి బొల్లం రజిని, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సడవలి, సబ్ డివిజన్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు తైనేనీ సతీశ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కే వెంకటస్వామి, సోషల్ మీడియా ఇన్‌చార్జి వంగల రాజేందర్, మంథని నియోజకవర్గ పార్లమెంట్ ఇన్‌చార్జి వెంకటరమణ, తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నంనేని మధు, మల్హార్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చెప్యాల రామారావు, మాజీ జడ్పీటీసీ గోనె శ్రీనివాస్‌రావు, నాయకులు తాజుద్దీన్, యాదగిరి, మల్క రాజేశ్వర్‌రావు, సమ్మయ్య, రవి, ఎంపీటీసీ రావుల కల్పనా మొగిలి, పుట్టపాక శ్రీనివాస్, సిద్దుల ఓదెలు, మల్లేశ్, హరీశ్ పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌కు గురైన ఉపాధి కూలీలు

ములుగురూరల్, మే 1: ఉపాధి కూలీలు విద్యుత్ షాక్‌కు గురైన ఘటన ములుగు మండలం జంగాలపల్లిలో బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ఉదయం ఉపాధి పనులకు సుమారు 20మంది కూలీలు ట్రాక్టర్‌లో వెళ్లారు. పని ముగించుకొని తిరిగి వస్తుండగా రాంనగర్‌కు చేరుకోగానే వేలాడుతున్న విద్యుత్ తీగలు ట్రాక్టర్‌కు తగలడంతో అందులో ఉన్న వారికి షాక్ రావడంతో కిందకు దూకారు. దీంతో శంకపల్లి సుగుణ కాలు విరగగా బండి సారంగం, నీలం కల్పన, జవాజ్ కొమురయ్య, మామిడి లక్ష్మి విద్యుత్ షాక్‌కు గురయ్యారు. క్షత గాత్రులను ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించి వైద్యం అందిస్తున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

మహదేవపూర్ (కాటారం), మే 1 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి చిర్ర రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత వేసవి ఖోఖో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో కోచ్‌లు సృజన్, అశోక్ కుమార్, పీఈటీ సురేశ్, శ్రీనివాస్, క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ పాలన

- హామీల అమలులో ప్రభుత్వం విఫలం
- భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర
- సీతారాంపురంలో ఇంటింటా ప్రచారం

గణపురం, మే 1 : అబద్ధాల పునాదులపై కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తున్నదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రజలు అడగకుండానే రైతుబంధు, రైతు బీమా, దళిత బంధు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు అమలు చేశారన్నారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా జీవించారన్నారు. దొంగ హామీలతో అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ఏ ఒక్క పథకాన్నీ అమలు చేయలేదన్నారు. రైతు రుణమాఫీ, మహిళలకు నెలకు రూ. 2,500, ధాన్యానికి రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వడం లేదో కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించాలన్నారు. కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలను పక్కనపెట్టి, బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తూ, అక్రమ కేసులు పెడుతూ వారిని పార్టీలో చేర్చుకోవడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు భయపడొద్దని, తాను ముందుండి కంటికి రెప్పలా కాపాడుకుంటానన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ గళాన్ని వినిపించడానికి సుధీర్‌కుమార్ ఎంతో అవసరమని, కారు గుర్తుకు ఓటేసి ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని గండ్ర కోరారు.



నీతారాంపురంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర

బాధిత కుటుంబాలకు పరామర్శ

సీతారాంపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్యతో పాటు కాలికి గాయమైన మంద లింగయ్య, ఇటీవల మృతి చెందిన కొండాపూర్ ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి సోదరుడు మంద జైపాల్‌రెడ్డి కుటుంబాన్ని గండ్ర పరామర్శించారు. తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనరసింహారావు, చెల్పూర్ మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన రావు, గణపురం పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, ఎంపీటీసీ మంద అశోక్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేశ్వర్లు, ఉడుత సాంబయ్య, దేవేందర్‌రావు, చాడా కృష్ణస్వామి, తోట శ్రీనివాస్ తదితరులున్నారు.

పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వర్తించాలి

- ఇబ్బందులుంటే సెక్టార్ అధికారులకు సమాచారమివ్వాలి
- భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా

భూపాలపల్లి రూరల్, మే 1 : ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పీవోలు, ఓపీవోలు పకడ్బందీగా పోలింగ్ విధులు నిర్వర్తించాలని భూపాలపల్లి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పోలింగ్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల మార్గదర్శకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ నెల13న జరిగే పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా సిబ్బందికి అందించిన హ్యాండ్ బుక్‌ను రెండు, మూడు సార్లు చదివి సన్నద్ధం కావాలని సూచించారు. పోలింగ్ సమయంలో ఇబ్బందులు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులకు సమాచారం అందించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటింగ్ ప్రక్రియలోని వివిధ ఫార్మాట్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో 3 బ్యాలెట్ యూనిట్లు వినియోగించాల్సి ఉంటుందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సిబ్బంది మేనేజ్‌మెంట్ అధికారులు సామ్యూల్, అవినాశ్, ఆర్డీవో మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ భవేశ్ మిశ్రా

3న 5కే రన్

ఐ ఓట్ ఫర్ ష్యూర్ (నేను కచ్చితంగా ఓటు వేస్తాను) అనే థీమ్‌తో ఈ నెల 3న నిర్వహించనున్న 5కే రన్‌లో అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఓటు ప్రాధాన్యత, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఉదయం 6 గంటలకు జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ క్రీడా మైదానం నుంచి ప్రొఫెసర్ జయశంకర్ సర్కిల్ వరకు 5కే రన్ జరుగుతుందని, ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

కడియం కావ్యను ఓడించాలి

గణపురం, మే 1 : దళితజాతి పేరుతో అక్రమంగా రిజర్వేషన్లు పొందుతూ దళిత నాయకుల భవిష్యత్తును సర్వనాశనం చేసిన కడియం శ్రీహరి కూతురు కావ్యను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు వేల్పుల సూరన్న, అంబాల చంద్రమౌళి, గాజుల భిక్షపతి, బొల్లి బాబు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో కడియం కావ్యకు ఓటు వేయొద్దని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ కులంలో పుట్టి, 60 ఏళ్లుగా దళిత రిజర్వేషన్లు పొందుతున్న కడియం శ్రీహరి, ముస్లిం వ్యక్తిని వివాహమాడిన కావ్యను దళిత వాడలకు రాకుండా అడ్డుకోవాలన్నారు. మాదిగలను రాజకీయంగా బలి తీసుకొని ఎంపీ టికెట్ తెచ్చుకున్న మహమ్మద్ కావ్య నజీరుద్దీన్‌ను ఓడించి కడియం శ్రీహరికి, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. ప్రచారంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి అంతడుపుల సురేశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు దోర్నాల రాజేందర్, ఇంజపెల్లి రవికుమార్ పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

జీఎం శ్రీనివాసరావు సేవలు ఎంతో గొప్పవి

జీఎం, ఓఎస్‌డీ సయ్యద్ హబీబ్

భూపాలపల్లి రూరల్, మే 1: సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం భూపాలపల్లి ఏరియా జీఎం బళ్లారి శ్రీనివాసరావు అందించిన సేవలు ఎంతో గొప్పవని జీఎం, ఓఎస్‌డీ సయ్యద్ హబీబ్ హుస్సేన్ కొనియాడారు. జీఎం కార్యాలయంలో శ్రీనివాసరావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని ఆయన అధ్యక్షతన మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ శ్రీనివాసరావు శేష జీవితం ఆనందమయంగా ఉండాలని ఆకాంక్షించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి అధికారి, ఉద్యోగులు ఎంతగానో సహాయ సహకారాలు అందించారన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటు జీఎం ఎస్ కవీంద్ర, ఏజీఎంఐఈడీ జ్యోతి, కేటీకే ఓసీ-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

శ్రీనివాసరావును సన్మానిస్తున్న సయ్యద్ హబీబ్ హుస్సేన్

గుడుంబా తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

వాజేడు, మే 1 : ఛత్తీస్‌గఢ్ నుంచి గుడుంబా ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై గొర్ల రమేశ్ కథనం ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నుంచి చెరుకురు వైపు బైక్‌పై వస్తున్న వ్యక్తిని చంద్రుపట్ల క్రాస్‌రోడ్డు వద్ద పేరూరు పోలీసులు ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద ప్లాస్టిక్ కవర్లలో 120 లీటర్ల గుడుంబా ఉన్నట్లు గుర్తించారు. గుడుంబా, బైక్‌ను స్వాధీనం చేసుకొని వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన తాడి రాజును అదుపులోకి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫార్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED TEACHERS

jobs Apply Now!

★ Wanted Teachers To teach all subjects from Nursery to 10th class freshers can also apply. Contact: KIWI PUBLIC SCHOOL Kareemabad Warangal. Cell: 9849795066
NTW-000

CHANGE OF NAME

★ I, the undersigned KUNDURU VISHNU REDDY (New Name), previously called KUNDURU VISHNU (Old Name), and R/o H.No. 1-8-501, Near Ekashila Park, Balasamudram, Hanumakonda District - 506 001 T.S., India, and solemnly declare.
NTW-000

WANTED

★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

బిజినెస్ ఆఫర్

★ రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ వ్యాపారం. వరంగల్, హన్మకొండ, ఖాజీపేట, స్టేషన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: సెల్: 8143909459.
NTW-000

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ములుగు రూరల్ : మే డే వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

కృష్ణకాలనీ : భూపాలపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ నాయకులు

ఘనంగా మేడే..

- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- హాజరైన కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 1 : ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో బుధవారం మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ గ్రామాన వామపక్ష పార్టీల నేతలు, కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు ఎర్ర జెండాను ఎగురవేసి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మంత్రి సీతక్క పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల శ్రమతోనే సమస్త సంపదలు సృష్టించబడుతాయని, ప్రపంచంలో ఉన్న కార్మికులు ఏకం కావాలన్నారు. దోపిడీ అంతం కావాలంటే వ్యవస్థ మారడం తప్ప వేరే మార్గం లేదన్నారు. కార్యక్రమంలో నాయకులు జంపాల రవీందర్, ఎండీ అమ్జద్‌పాషా, ముత్యాల రాజు, పాల్గొన్నారు. సీపీఎం జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లో జిల్లా కార్యదర్శి తుమ్మల వెం కట్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గఫూర్‌పాషా, పట్టణ కార్యదర్శి కొర్ర రాజు, మండల కమిటీ సభ్యులు, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి నీలా, గ్రామ పంచాయతీ ములుగు జిల్లా కార్మిక నాయకులు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్మిక శాఖ ఆధ్వర్యంలో బండారుపల్లి రోడ్‌లోని జై హనుమాన్ ఇటుక బట్టీలో పనిచేసే కార్మికులతో ప్రపంచ మేడేను నిర్వహించారు. కార్మిక శాఖ జిల్లా అధికారి వినోద మాట్లాడుతూ కార్మికులంతా జట్టుగా ఉన్నప్పుడే హక్కులను సాధించుకోగలుగుతారని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వినోద్ కుమార్, న్యాయవాదులు మహేందర్, చంద్రయ్య, సునీల్‌కుమా ర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఏటూరునాగారం మండలకేంద్రంలో సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావూద్ పాల్గొన్నారు. మంగపేట మండలం రాజుపేటలో హనుమాన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు హనుమాన్ గుడి నుంచి రమణక్కపేట వరకు బైక్ ర్యాలీ చేసి నినాదాలు చేశారు. ఉపాధ్యాయ సంఘం నాయకుడు గొప్ప సమ్మారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పిండిగ నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్కే హుస్సేన్, ఉపాధ్యక్షుడు లంగరి శ్రీను, కోశాధికారి గొల్ల శివ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి జంగేడులో నిర్వహించిన కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కంప అక్షయ పాల్గొన్నారు. మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సీపీఐ భూపాలపల్లి జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్, ఎర్రచెరువు ఆవరణలోని భగత్ సింగ్ కాలనీలో సీపీఐ పట్టణ కార్యదర్శి సొత్కూ ప్రవీణ్ కుమార్, సీపీఎం జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బందు సాయిలు మేడే జెండాను ఆవిష్కరించారు. సీపీఐ కార్యాలయం నుంచి ఎర్రచెరువు వద్దగల భగత్ సింగ్ కాలనీ వరకు ఎర్రజెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేశ్, నాయకులు పాల్గొన్నారు. గణపురం మండలం బుద్ధారంలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో తాపీ మేస్త్రీ పెరుమాండ్ల రాంబాబు, సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం గ్రామ కార్యదర్శి మేకమల్ల మొగిలి హాజరయ్యారు. రేగొండ మండలంలో నిర్వహించిన వేడుకల్లో సీపీఐ మండల కార్యదర్శి పెంట రవి, నాయకులు పాల్గొన్నారు. కాటారం, మహదేవపూర్ మండలాల్లో జీపీ కార్మికులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కాటారం మండలం ఎర్రగుంటపల్లిలో ఇటీవల మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడు గోనె రాజన్న కుటుంబానికి స్వకృషి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసరాలు అందజేశారు. కార్యక్రమాల్లో భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు మొగిలి, గౌరవ అధ్యక్షుడుఎ పెద్దరామన్న, జిల్లా అధ్యక్షుడు చిన్న రామన్న, జిల్లా కార్యదర్శి చిలమర్రి రాజయ్య, జీపీ కార్యదర్శి సమ్మయ్య పాల్గొన్నారు. వాజేడు మండలంలో సీపీఎం మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు ఎర్రజెండాను ఆవిష్కరించారు. టేకుమట్ల మండలకేంద్రంలో కార్మికులను నాయకులు, ప్రజా ప్రతినిధులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్, జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీశ్‌గౌడ్, బందెల నరేశ్, పోలాల సరోత్తంరెడ్డి, ఆది రఘు, గునిగంటి మహేందర్‌గౌడ్, నిమ్మల స్వామి, రామ్‌చందర్, దేవునూరి రంజీత్, సదయ్య, సరోత్తంరెడ్డి పాల్గొన్నారు.

సింగరేణి కార్మికులకు అండగా ఉంటా

- టీబీజీకేఎస్‌కు పూర్వవైభవం తీసుకువస్తా
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి రూరల్, మే 1: సింగరేణి కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా టీబీజీకేఎస్ కార్యాలయంలో బ్రాంచి ఉపాధ్యక్షుడు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జెండా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లిలో 1980లో బొగ్గు గనులను ప్రాంభించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు భూపాలపల్లి ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. కార్మికుల అభివృద్ధికి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. 32 శాతం లాభాల బోనస్, డబుల్‌బెడ్ రూమ్‌లు కట్టించారని, వారసత్వ ఉద్యోగాలు ఇప్పించారన్నారు. టీబీజీకేఎస్‌కు పూర్వవైభవం తీసుకువస్తానని తెలిపారు. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని కార్మికులకు సూచించారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు సదానందం, కనకయ్య, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, జనార్దన్, కౌన్సిలర్ రాజు, సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణా రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే

పోలింగ్‌కు సహకరించాలి

భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే

పలిమెల, మే 1 : పార్లమెంట్ ఎన్నికల్లో వంద శాతం పోలింగ్‌కు ప్రజలు సహకరించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే సూచించారు. బుధవారం ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర సరిహద్దు గోదావరి పరీవాహక ప్రాంతాల్లోని సర్వాయిపేట, దమ్మూరు, ముకునూరు పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. అటవీ గ్రామాల ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అంతకుముందు పలిమెల పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మావోయిస్టులు, గొత్తికోయలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మావోయిస్టులకు ఆశ్రయం ఇవ్వొద్దన్నారు. వన్య ప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు అమర్చే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. అనంతరం వాలీబాల్ టోర్నమెంట్‌లో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మహదేవపూర్ సీఐ రాజేశ్వర్‌రావు, పలిమెల, కాళేశ్వరం ఎస్సైలు తమాషారెడ్డి, భవానీసేన్ పాల్గొన్నారు.

కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ములుగు ఎస్పీ శబరీష్

సైబర్ సెక్యూరిటీ కార్యాలయం ప్రారంభం

ములుగు, మే 1 (నమస్తే తెలంగాణ) : సైబర్ నేరాల నియంత్రణలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సైబర్ సెక్యూరిటీ కార్యాలయాన్ని ఎస్పీ డాక్టర్ పీ శబరీష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ పర్యవేక్షణకు డీఎస్పీ స్థాయి అధికారితో పాటు ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ము